ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి

నవతెలంగాణ-అంబర్‌పేట



ప్రజా సమస్యలపై అధికారులు నిరంతరం దృష్టి సారించి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం గోల్నాక డివిజన్ పరిధిలోని స్థానిక అధికారులతో కలిసి పర్యటించిన అనంతరం మాట్లాడారు. రోడ్ల పైన చుట్టు పక్కల ప్రాంతాల్లో చెత్త వేయకుండా కేవలం చెత్త కుండీలు, చెత్త రిక్షాల్లోనే వేయాలని అధికారులు కూడా పరిశుభ్రతపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూం ఇల్లు ఇప్పించాలని వినతి

నవతెలంగాణ-ఓయూ



తార్నాక డివిజన్‌కు చెందిన అంద వికలాంగులైన దినేష్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిని తార్నాకలోని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి డబల్ బెడ్ రూఎం ఇండ్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. డినిఎస్ 20 ఏండ్ల నుంచి హైదరాబాద్ నగరంలో దినసరి కూలీలుగా పని చేసుకుంటూ అద్దె ఇండ్లల్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. తమకనెరు ప్రభుత్వం తరపున డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. డిప్యూటీ మేయర్ స్పందిస్తూ ప్రతి ఒక్కరికీ డబుల్ రూం ఇండ్లు మంజూరు అయ్యేలా చూస్తానని హామీనిచ్చారు.

బీసీ వ్యతిరేక వైఖరిని కేంద్రం మానుకోవాలి

- పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి
- ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి
- 29న అనకాపల్లిలో బహిరంగ సభ
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-అడిక్‌మెట్

కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేక వైఖరి మానుకుని పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలనీ, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29వ తేదీన అనకాపల్లిలో 10వేల మందితో బీసీల బహిరంగ సభ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. శనివారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి కన్వీనర్ దుర్గా నరేష్ అధ్యక్షతన విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఈ దేశంలో 75 ఏండ్లుగా పాలించిన కేంద్ర ప్రభుత్వాలు బీసీలకు ఏ రంగంలో కూడా జనాభా ప్రకారం వాటా ఇవ్వలేదన్నారు. ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో కనీస ప్రాతినిధ్యం లభించలేదన్నారు. ఇది ప్రజస్వామ్యదేశం అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి, వారి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలన్నారు. బీసీలకు రావాల్సిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరుగాలన్నారు. బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు-వాటా కల్పించాల్సిన సమయం ఆసన్నమైనదన్నారు. త్వరలో సేకరించే జనాభా గననలో బీసీ కులాల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. బీసీ కుల గణన చేపట్టడానికి చట్టపరమైన న్యాయపరమైన అవరోధాలు ఏమీ లేవన్నారు. సుప్రీంకోర్టు, హై కోర్టు బీసీ జనాభా లెక్కలు సేకరించాలన్నారు. 40 ఏండ్లుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తున్నాయి కానీ కేంద్రం బీసీ జనాభా లెక్కలు తీయకుండా అన్యాయం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేక వైఖరి మార్చుకోవాలని సూచించారు. రాష్ట్ర కన్వీనర్ దుర్గా నరేష్ మాట్లాడుతూ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు, రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బీసీలకు జనాభా ప్రకారం 27శాతం నుండి 56 శాతంకు పెంచాలని కోరారు. రాజ్యాంగాన్ని సవరించి చట్ట సభల్లో 50 శాతం సీట్లు అదనంగా పెంచి అత్యంత వెనుకబడిన కులాలకు నామినేటెడ్ పద్ధతిలో ఈ సీట్లు ఇవ్వాలన్నారు. పంచాయతీరాజ్ సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 22 శాతం నుంచి 50 శాతంకు పెంచాలన్నారు. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో గుజ్జ కృష్ణ, రాజేందర్, నివాస్, రాష్ట్ర మహిళా కన్వీనర్ హేమలత, అనంతయ్య, సురేశ్, పృథ్విగౌడ్, వరప్రకాశ్, విక్రం, రాకేశ్ రాయుడు, మురలి, అశోక్, నూకరాజు, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్డీ ఫీజుల పెంపునకు నిరసనగా సంతకాల సేకరణ



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీలో దేశంలో ఏ ప్రభుత్వ యూనివర్సిటీలో లేని విధంగా పెంచిన పీహెచ్డీ ఫీజులను వెంటనే తగ్గించాలనీ, పీహెచ్డీ అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికీ హాస్టల్, మెస్ వసతి కల్పించాలని పరిశోధక విద్యార్థులుగా చేస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో పరిశోధక విద్యార్థుల ఉద్యమానికి మద్దతుగా సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పరిశోధక విద్యార్థులు ఫీజుల పెంపు పట్ల ఉస్మానియా యూనివర్సిటీ పాలక వర్గ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా వచ్చిన ఉస్మానియా విద్యార్థి పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్ కోట శ్రీనివాస్ మాట్లాడుతూ పోరాటానికి పూర్తి మద్దతు తెలియజేసి పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్రలో భాగమే ఆ ఫీజుల పెంపు అనీ, ఈ విషయంపై యూనివర్సిటీ అంతా సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా యూనివర్సిటీ పాలకవర్గం నిరసనను గుర్తించి ఫీజుల విషయంలో వెనక్కి తగ్గుతుంది అని ఆశిస్తున్నట్టు లేకపోతే పోరాటాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పరిశోధక విద్యార్థులు నెల్లి సత్య, ఆజాద్ బొడ్డుపల్లి అఖిల్ అఖిల్, కిరణ్, మహేష్, స్వాతి, మంజు భార్గవి, స్వర్ణ లేఖ, సుష్మ, సాహితీ, రమేష్, మధు, రాకేష్, శ్రీవాస్తవ, సోషల్ సైన్సెస్, సైన్సెస్, ఇంజి నీరింగ్, టెక్నాలజీ తదితర విభాగాల పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

18న ఇందిరాపార్కు వద్ద నిరుద్యోగుల నిరసన సభ

నవతెలంగాణ-అడిక్‌మెట్



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ల లేకేజీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలోఈనెల 18వ తేదీన ఇందిరాపార్కు వద్ద జరిగే నిరుద్యోగుల గోస నిరసన సభను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గం పిలుపునిచ్చింది. శనివారం విద్యానగర్‌లోని చంద్ర పుల్లారెడ్డి భవన్‌లో రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మామిడికాయల పరుశురాం మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో నీళ్ల నిధులు నియామకాలు అని 1400 మంది విద్యార్థులు ఆత్మబలిదానాలతో ఏర్పడిన తెలంగాణ నేడు కుటుంబ పాలనలతో కాలం వెల్లదీస్తున్న దుస్థితి కనబడుతుందన్నారు. టీఎస్పీఎస్ పేపర్ లీకేజీల కేవలం ఇద్దరు ఉద్యోగులు ప్రవీణ్ కుమార్, రాజశేఖర్ రెడ్డి మీద నెట్టేసి అసలు దోషులు బయటికి రాకుండా షీట్ పేరుతో తొక్కిపడుతూ నిరుద్యోగులను మభ్యపెడుతున్న ప్రభుత్వ తీరు ఎండగడుతూ ఈ నిరసన సభను విజయవంతం చేయాలని నిరుద్యోగ లోకానికి పిలుపునిచ్చారు. పేపర్ లీకేజ్‌తో నష్టపోయిన నిరుద్యోగులకు ప్రతినెలా 50 వేలకు పైగా నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీ బోర్డును మొత్తం ప్రక్షాళన చేసి వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి వాస్తవాలు బయటికి తీసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాకేష్, సురేష్, నాయకులు రియాజ్, గణేష్, నాగరాజు, నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

వెంగళరావు నగర్ డివిజన్ జవహర్ నగర్ లోని ఏ లెవెన్ డయాగ్నోస్టిక్స్ చైర్మన్ మహమ్మద్ ఆదిల్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మహమ్మద్ అఫ్తాబ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కార్పొరేటర్లు దేదీప్య, సిఎస్ రెడ్డి, సంగీత శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లిం సోదరులు కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. డివిజన్ కార్పొరేటర్ దేదీప్య, డివిజన్ అధ్యక్షుడు విజయ్ ఈరోజు ఉపవాసం నుండి ప్రత్యేకంగా ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది జవహర్ నగర్ స్థానిక ముస్లింలు పాల్గొన్నారు.

బీజేపీ ప్రతీకార రాజకీయాలను అంతం చేస్తాం

నవతెలంగాణ-అడిక్ మెట్/హిమాయత్‌నగర్



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై నిరంతరం గొంతెత్తి ప్రశ్నిస్తున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సీబీఐ విచారణకు సమన్లు జారీ చేయడం చట్టవిరుద్ధం అనీ, ఆప్ అట్టడుగు స్థాయి ఉనికిని చూసి బీజేపీ బయపడి క్రూరమైన దాడులకు పాల్పడుతుందనీ, బీజేపీ ప్రతీకార రాజకీయాలకు అంతం చేస్తామని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ దిడ్డి సుధాకర్ హెచ్చరించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలో అత్యంత అవినీతిపరుడైన ప్రధాని నరేంద్ర మోదీ నల్లధనం పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ దగ్గర ఉందనీ, మోదీ అదానీకి మిత్రుడే కాదు వ్యాపార భాగస్వామి అని అరవింద్ కేజ్రీవాల్ పేర్కొనడం నేరమా అని ప్రశ్నించారు. మోదీకి అదానీకి ఉన్న సంబంధం బీజేపీ బహిర్గతం చేయాలన్నారు. మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సీబీఐ, ఆదాయపు పన్ను శాఖ వంటి కేంద్ర ఏజెన్సీలను ఉపయోగించుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రశ్నించే గొంతుకలను ఇరికించేందుకు మోదీ కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేయడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ప్రజాస్వామ్యం నుంచి నిరంకుశ పాలనకు మర్చి నియంతృత్వ మోదీ తన రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు దాడులకు, బెదిరింపులకు పాల్పడుతూ రాజ్యాంగ విరుద్ధమైన, చట్టవిరుద్ధమైన పద్ధతులను అవలంభిస్తున్నాడన్నారు.

ముస్లింలకు రంజాన్ కానుకలు అందజేత

నవతెలంగాణ-అంబర్‌పేట



పండుగలను మత సామరస్యంతో ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జరుపుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శనివారం గోల్నాక డివిజన్ పరిధిలోని ఖాద్రీ బాగ్ నల్లకుంట డివిజన్‌లోని మసీదుల్లో రంజాన్ కానుకలను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సర్వమత సమానత్వం పాటిస్తూ, ప్రజలందరూ తమ పండుగలు సంతోషంగా



జరుపుకునేందుకు తోడుగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓయూ : హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ జీహెచ్ఎంసీ బీజేపీ ఫ్లోర్ సెక్రెటరీ కక్కిరేణి చేతన హరీష్ హబ్సిగూడ డివిజన్‌లోని మజీద్ ఈ సాలేహిన్ నవరంగూడలో ముస్లింలకు రంజాన్ తోఫా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, ముస్లిం పెద్దలు సయ్యద్ సాదిక్ గౌరీ సాహెబ్, నాగూర్ వల్లీ, షేక్ కైసర్ అహ్మద్, అబ్బు బాబా, ఖదీర్, సయ్యద్ ఆరిఫ్ భాయ్, ఎండి అలీ, పశు భాయ్, ఫక్రు, షబీర్, అబ్బు సోఫియాన్, ఖైజర్, సాలిక్,ఫైయాజ్ పాల్గొన్నారు.

ఓయూ : బౌద్ధనగర్‌లోని ఎల్ నారాయణ నగర్, అంబర్ నగర్ మసీదుల్లో స్థానిక ముస్లింలకు డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ శనివారం రంజాన్ కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ముస్లింలకు ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని, అన్ని వర్గాలకు సంబంధించిన ప్రజలను ఆదరిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంది శైలజ, యువ నేత రామేశ్వర్‌గౌడ్, సీనియర్ నేత కంది నారాయణ, మైనారిటీ నేతలు, మసీద్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎర్ర నాగుకు దళిత రత్న

నవతెలంగాణ-ఓయూ



లాలాపేటకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్ర నాగరాజు (నాగు)కు అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమంలో దళిత రత్న అందుకున్నారు. డిప్యూటీ స్పీకర్ పద్మారావు, మేడి పాపన్న నాగును ప్రత్యేకంగా అభినందించారు. నాగు దళిత అభ్యున్నతి కోసం ఎంతో కృషి, సేవలు అందించారు. ఈ సందర్భంగా పలువురు నాగరాజుకు శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు.

అంబేద్కర్‌కు నివాళి

నవతెలంగాణ-హైదరాబాద్



నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ 132వ జయంతి పురస్కరించుకుని టాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తెల్లవారు జామున పూలమాల వేసి నివాళులు అర్పించిన యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి ఎస్.పి.క్రాంతి కుమార్ ఇతర నాయకులు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి అంబేద్కర్ బలమైన పునాదులు వేసిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అభినయ్, కోటేష్, సంజయ్, రితేష్, తదితరులు పాల్గొన్నారు.

దేశ పాలనా వ్యవస్థకు ప్రాణం పోసిన దార్శనికుడు అంబేద్కర్



నవతెలంగాణ-హైదరాబాద్

స్వతంత్ర భారత దేశ పాలనా వ్యవస్థకు ప్రాణం పోసిన దార్శనికుడు డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కరే అని ఉస్మానియా విశ్వ విద్యాలయం విశ్రాంత ఆచార్యులు ఆచార్య పార్థ సారథి అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల పరిపాలన, రాజనీతి శాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన మహనీయుల జయంతి సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. మహాత్మా జ్యోతి రావు పూలే, అంబేద్కర్ జీవితాల్లోని విలువలను విద్యార్థులు ఆదర్శంగా గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. బహుభాషల్లో పండితుడైన అంబేద్కర్ అపారమైన తన మేధస్సుతో సమాజానికి ప్రామాణికమైన తాత్విక భూమికను అందించాడన్నారు. సమాజాభివృద్ధి మహిళాభివృద్ధి పరస్పర సంబంధం కలవి అని పూలే, అంబేద్కర్ ఇద్దరూ నమ్మి ఆచారించారన్నారు. మహిళలకు అన్ని రకాల హక్కులు కల్పించే హిందూ కోడ్ బిల్ పార్లమెంటులో వీగిపోయినందుకు నిరసనగా రాజీనామా చేసి ఆ దిశగా సమాజంలో పోరాటం చేశారన్నారు. ప్రణాళికా సంఘం, రిజర్వ్ బాంక్, యూనియన్ సర్వీస్ కమిషన్ వంటి అత్యున్నత జాతీయ సంస్థలతోపాటు జలవిద్యుత్ రంగం కూడా అంబేద్కర్ ఆలోచనల్లోంచి పుట్టుకొచ్చిందన్నారు. రాజ్యాంగ రచనా సంఘంలో నిజానికి ఏడుగురు సభ్యులున్నప్పటికీ, అనేక కారణాల వల్ల ఆరుగురు సభ్యులు ఆ రచనలో పాలుపంచుకోకపోయినా, 60 దేశాల రాజ్యాంగాలను క్షుణంగా అధ్యయనం చేసి ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించిన మేధావి అని స్వయంగా సంఘ సభ్యుడు టి.టి.కృష్ణమాచార్యులు పేర్కొన్నారని గుర్తు చేశారు. ఆర్థిక సమానత్వం, సాంఘిక ప్రజాస్వామ్యం, నైతిక ప్రబోధక బౌద్ధాన్ని త్రికరణ శుద్ధిగా ఆచరించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలా చారి మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ జీవితాలు యువతకు స్ఫూర్తిదాయకాలన్నారు. సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాలభాస్కర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ వల్ల విద్యార్థులకు మహనీయుల జీవిత చరిత్రలలో ప్రేరణాత్మక విశేషాలు తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. డాక్టర్.శంకర్ కుమార్ సమన్వయంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్.యాదయ్య, డాక్టర్.రత్న ప్రభాకర్, డాక్టర్.భాస్కర్ పాల్గొన్నారు.

'అమ్మకు అక్షర నైవేద్యం' పుస్తకం రాయడం అభినందనీయం

నవతెలంగాణ-హైదరాబాద్



తెలంగాణ సాహితీ చరిత్రలో మొట్టమొదటి సారిగా "అమ్మకు అక్షర నైవేద్యం" లాంటి పుస్తకం రావడం అభినందనీయం అని రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర రాజన్ అన్నారు. పాతబస్తీ శ్రీ మహాకాళి మహేష్ గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ కె.ప్రవీణ్ కుమార్ గౌడ్, అధ్యక్షులు జి.అరవింద్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె.వెంకటేష్, సభ్యులు బి.సురేష్ గౌడ్ తదితరుల బృందం శనివారం గవర్నర్‌ను రాజ్ భవన్‌లో కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి "అమ్మకు అక్షర నైవేద్యం" పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పుస్తకాన్ని తప్పకుండా చదువుతానన్నారు. ఇతర భాషల్లో ఈ పుస్తకాన్ని అనువదించాలని సూచించారు. ఇలాంటి పుస్తకాలు మరిన్ని రావాలని ఆకాంక్షించారు. ఈ పుస్తకాన్ని మొదలు పెట్టే ముందు స్వర్గీయ మహేష్‌గౌడ్ తనను కలిశారని ఇప్పుడు ఆయన మనమధ్య లేకపోవడం బాధాకరం అని గుర్తు చేసుకున్నారు. ఈ సారి జరిగే బోనాల ఉత్సవాల్లో పాల్గొనాలని గవర్నర్‌ను కోరగా తప్పకుండా వస్తానని హామీనిచ్చారు.

ప్రజలను ఆకట్టుకున్న కళారూపాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా నాంపల్లి నియోజకవర్గం మెదీపట్నం డివిజన్‌లో అంబేద్కర్ హరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ నగరలో ప్రజానాట్యమండలి దళిత సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు రెండు గంటల పాటు డబ్బులు, డ్యాన్సులు, నృత్య రూపకాలను ప్రదర్శించారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం కుల మత విభేదాలను మరిచి ప్రజలందరూ ఏకదాటి మీదికొచ్చి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుని మనువాదాన్ని మంటగలిపాలని కోరుతూ కళారూపాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.మారన్న ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.కళ్యాణ్, ప్రజానాట్యమండలి నగర ప్రధాన కార్యదర్శి డి.మహరాజ్, నగర నాయకులు జనార్దన్, శంకర్, కళాకారులు భరత్, మౌనిక, శ్రీలత, శారద, భాగ్య భారతి, పూజ, రవి, శివ, రోజా, సీఐటీయూ నాయకులు మల్లేష్, ఆర్.వెంకటేష్, అంబేద్కర్ నగర్ బస్తీ నాయకులు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

బడుగుల బాలకృష్ణకు దళితరత్న అవార్డు

నవతెలంగాణ-అంబర్‌పేట



అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన ఎమ్మార్పీఎస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని బడుగుల బాలకృష్ణకు దళిత రత్న అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నియమకానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, కామెంట్ చైర్మన్ మేడి పాపయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు సన్మానం

నవతెలంగాణ-అంబర్‌పేట



జలవిహార్‌లో తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఓయూ జేఏసీ విద్యార్థి నాయకుడు, బీఆర్ఎస్ నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మన్యబోయిన కృష్ణ యాదవ్, నక్క ఉమేష్ యాదవ్, అయోధ్య యాదవ్, శ్రీశైలం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జీవిత చరిత్ర విద్యార్థులకు తెలియాలి



నవతెలంగాణ-హైదరాబాద్

మహనీయుల జీవిత చరిత్ర విద్యార్థులకు తెలియాపర్చాలని జియాగుడ మాదిగ సేవా సంఘం అధ్యక్షులు జి.రాములు, ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రమోహన్ అన్నారు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా జియాగూడ మూసి బైపాస్ రోడ్డు సంఘం కార్యాలయంలో కమిటీ నాయకులతో కలిసి వారు ఆయన చిత్ర పటానికి పుల మాలవేసి నివాళ్లర్పించారు. అనంతరం సంఘం అధ్వర్యంలో పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ జీవితాలు యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. మహనీయుల జీవిత చరిత్రలతో ప్రేరనాత్మకత విశేషాలు తెలుకునే అవకాశం విద్యార్థులకు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పి.చెన్నయ్య, జి.కిషన్, టి.వెంకటేష్, కోశాధికారి, బి.మన్యం, సాహకోశాధికారి ఎం.మొగులయ్య, ఆర్గనైజర్ సెక్రెటరీ ఎం.రామ్ కుమార్, పి.దాసు, టి.వెంకటేష్, జి.బాల్‌రాజ్, డి.నరసింహ, ఎస్.రవి పాల్గొన్నారు.

టీ-హబ్‌లో ఫ్రాక్‌స్పేస్ ప్రారంభం

నవతెలంగాణ-అంబర్‌పేట



ఫ్రాక్షనల్ ఇన్వెస్ట్‌మెంట్ స్టార్టప్-బీ, ఫ్రాక్‌స్పేస్ లాంచ్ ఈవెంట్ హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలోని టీ-హబ్‌లో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి నగరంలోని పలువురు ప్రముఖులు హాజరయ్యారు. దీన్ని ఫ్రాక్‌స్పేస్ మేనేజింగ్ డైరెక్టర్ ఉన్నత్ రెడ్డి నిర్వహించారు. ఫ్రాక్‌స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ దేశీయ రియల్ ఎస్టేట్‌లో ఫ్రాక్షనల్ ఇన్వెస్ట్‌మెంట్, యాజమాన్యం ద్వారా ప్రత్యేకమైన గృహ-కొనుగోలు అనుభవాన్ని ప్రారంభించే స్టార్టప్ కంపెనీ. కమర్షియల్ ప్రాపర్టీలకు పాక్షికంగా హాలిడే హోమ్‌ని సొంతం చేసుకోవాలని కస్టమర్లకు ఫ్రాక్‌స్పేస్ ఒక సరసమైన ఎంపిక. హౌస్ కీపింగ్ ప్లాటూన్, 24/7 సేవలతో అదనపు రాబడిని ఆర్జిస్తూనే ప్రత్యేకమైన విలాసవంతమైన సెలవులను ఆస్వాదించే అవకాశాన్ని వారు ప్రజలకు అందిస్తారు. ప్రతి ప్రాడ్ ఫ్రాక్-యజమాని ఏకీకరణ, సంపాదన హక్కులను కలిగి ఉంటారు. వారు అద్దె ఆదాయాలకు అర్హులు, ఆస్తి ప్రశంసలు, ఫ్రాక్‌స్పేస్ వద్ద ఆసక్తిగల పెట్టుబడిదారులు, కొనుగోలుదారుల సమూహానికి వ్యక్తిగత ఫ్రాక్‌లను తిరిగి విక్రయించడంలో సహాయం చేస్తారు. ఫ్రాక్‌స్పేస్ దాని హోల్డర్‌లను డ్రీమ్ ప్రాపర్టీస్‌లో భాగంగా అద్దెకు అందుబాటులో ఉన్నప్పుడు యూనిట్‌ల విస్తారమైన మార్కెటింగ్‌తో ప్రోత్సహిస్తుంది. అద్దెను, అతిథుల నుండి ఏదైనా ఆలస్యంగా సరుకులను సేకరించడం, ముందు అద్దెదారు ఆస్తిలోకి లేదా వెలుపలికి వెళ్లిన తర్వాత ఆస్తి పరిస్థితిని వివరిస్తుంది. సులభ నిష్క్రమణ లేదా లిక్విడేషన్‌తో పాటు సర్వీస్‌బిలిటీ, లెవీలు, ప్రాపర్టీ ఇన్సూరెన్స్‌తో సమానమైన ఎస్క్రో సేవలను నిర్వహించడం వీరి ప్రత్యేకత.

చిత్రలేఖనం, క్విజ్ విభాగాల్లో బహుమతులు

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జలమండలి, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ సంయుక్తంగా నిర్వహించిన పోటీల్లో రెండు విభాగాల్లో ప్రథమ బహుమతి సాధించారు. చిత్రలేఖనం మండల స్థాయిలో ప్రథమ బహుమతి బండ్లగూడ మండలం కొన్ని శాంతినికేతన్ ప్రైమరీ స్కూల్ ఆరో తరగతి చదువుతున్న బి.సిద్దేశ్వర్, క్విజ్ విభాగంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఎనిమిదో తరగతి విద్యార్థి నాగాచరణ్ ప్రథమ బహుమతి సాధించారు. హైదరాబాద్ డీఈవో ఆర్.రోహిణి ఆదేశం మేరకు మార్చి 22 నుంచి 31 వరకు హైదరాబాద్‌లో అన్ని మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్ చదువు తున్న విద్యార్థుల 6-7 తరగతి జూనియర్ లెవెల్స్, 8-9 తరగతి సీనియర్‌కు వ్యాసరచన, క్విజ్, చిత్రలేకణం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను జల మండలి జనరల్ మేనేజర్ ఎస్.హరీశంకర్, గాంధీ జైన్ ప్రతిష్టన్ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభాకర రెడ్డీ, ఉపాధ్యక్షుడు జి.ప్ర భాకర్, కన్వీనర్ పి.గిరిధర్ గౌడ్, జిల్లా సైన్స్ అధికారి సి.ధర్మేందర్ రావ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

సెయింట్ జోసెఫ్ పిజిడిఎం కాలేజ్‌లో ప్రిన్సిపాల్ ఫాదర్ డాక్టర్ డి సుందర్ రెడ్డి కాలేజ్ డిగ్రీ పట్టభద్రులైన విద్యార్థులకు డిగ్రీ సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సుందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా చదివి అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థి దశ నుంచే విద్యపై శ్రద్ధ పెట్టి చదువుకోవాలన్నారు. విద్యార్థులు దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రతిభ గల విద్యార్థులను అభినందించారు. ఈ సమావేశంలో కంట్రోలర్ డాక్టర్ వెంకటశివకుమార్, హెచ్ఓడీ ప్రొఫెసర్ నగునూరి శ్రీనివాస్, క్లాస్ ఇన్‌చార్జి ప్రొఫెసర్ అనిత పాల్గొన్నారు.



పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే మాధవరం

నవతెలంగాణ-కూకట్‌పల్లి



నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న రోడ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని, మారుమూల ప్రాంతాల్లో ఎక్కడైనా రోడ్లు పెండింగ్ ఉంటే దానికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయాలని, నిధులు కొరత కొంటే మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం కృష్ణారావు తన క్యాంప్ కార్యాలయంలో జీహెచ్ఎంసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులు సర్వే చేసి ఎక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించి పరిష్కరించే బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ చెన్నారెడ్డి, ఈఈ సత్యనారాయణ, డి ఈ లు ఆనంద్, గోవర్ధన్, శ్రీదేవి, ఏ ఈ లు సాయి ప్రసాద్, రంజిత్, అరవింద్ పాల్గొన్నారు.

నకిలీ ఐస్ క్రీమ్ తయారీ సంస్థ యజమాని అరెస్ట్

నవతెలంగాణ-కూకట్‌పల్లి



కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అనూ ఫ్రోజెన్ ఫుడ్స్ పై బాలానగర్ ఎస్ఓటి పోలీసులు దాడులు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. లైసెన్సు లేకుండా ఐస్ క్రీమ్ తయారీకి పాల్పడుతున్న సంస్థపైన పోలీసులు దాడులు నిర్వహించారు. కెమికల్, సింథటిక్ ఫుడ్ కలర్ కలిపి తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీనితో సంస్థ యజమాని రమేష్‌గౌడ్‌ను అరెస్టు చేశారు. 15 లక్షల రూపాయల విలువ చేసే ఐస్ క్రీమ్ తయారీ పరికరాలతో పాటు ఐస్ క్రీమ్ లను స్వాధీనం చేసుకున్నారు. దీనిపైన కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని పోలీసులు వెల్లడించారు. సైబరాబాద్ కమిషనరేట్ వ్యాప్తంగా నకిలీ ఐస్ క్రీమ్ తయారీ చేసే స్థావరాలపై ఎస్ ఓ టి పోలీసులు దాడులు కొనసాగిస్తున్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభలో గన్‌తో వెళ్లేందుకు యత్నం

- యూట్యూబర్‌తోపాటు ప్రయివేటు గన్‌మెన్, డ్రైవర్ అరెస్ట్
- పెద్దఎత్తున రౌండ్లతోపాటు పిస్తోల్, రైఫిల్ స్వాధీనం

నవతెలంగాణ-సిటీబ్యూరో

లైసెన్స్‌లేని గన్‌తో సీఎం సభలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన ప్రయివేటు గన్‌మెన్‌తోపాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి పెద్దఎత్తున రౌండ్లు (బులెట్స్), పిస్తోల్, రైఫిల్ స్వాధీనం చేసుకున్నారు. శనివారం హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం.. సోమాజిగూడకు చెందిన దొండ మధుయాదవ్ పోలీసుల అనుమతి లేకుండా గురుసాహేబ్ సింగ్ అనే ప్రయివేటు గన్‌మెన్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. ఆర్మీలో పనిచేసే గురుసాహేబ్ సింగ్ 2021 ఆగస్టు 31న ఉద్యోగ విరమణ చేశాడు. అతని వ్యక్తిగత భద్రత కోసం జమ్మూకశ్మీర్‌లో లైసెన్స్ తీసుకుని పిస్తోల్, రైఫిల్‌ను కొనుగోలు చేశాడు.



కొద్ది నెలల కిందట హైదరాబాద్‌కు వచ్చిన గురుసాహేబ్ సింగ్ ఈనెల 1న దొండ మధుయాదవ్(యూట్యూబ్ స్టార్)వద్ద నెలకు రూ.60వేల వేతనంతో గన్‌మెన్‌గా చేరాడు. ఇదిలావుండగా, అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా నెక్లెస్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహావిష్కరణ వేడుకలకు దొండ మధు వచ్చాడు. అతనితోపాటు డ్రైవర్ శివప్రకాష్, గన్‌మెన్ గురు సాహేబ్ సింగ్ రైఫిల్ తీసుకుని సభా వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన సెక్యూరిటీ, పోలీసులు శివప్రకాష్‌ను అడ్డుకుని తనిఖీ చేశారు. అతని వద్ద రైఫిల్‌తోపాటు లైసెన్స్‌ను పరిశీలించారు. అయితే, గన్ లైసెన్స్ గురు సాహేబ్‌సింగ్ పేరు మీద ఉండటంతో.. అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా అతని వద్ద రైఫిల్, పిస్తోల్ ఉన్నట్టు తేలింది. వాటికి తెలంగాణ పోలీస్ శాఖ నుంచి ఎలాంటి అనుమతులూ లేవు. అలాగే దొండ మధుకు సైతం ప్రయివేటు సెక్యూరిటీ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి లేదని పోలీసుల విచారణలో తేలింది. దాంతో ముగ్గురిని అరెస్టు చేశారు. ఎవరైనా ప్రయివేటు సెక్యూరిటీ, గన్‌మెన్‌ను ఏర్పాటు చేసుకోవాలంటే తప్పని సరిగా పోలీసుల నుంచి పర్మిషన్ తీసుకోవాలని సీపీ తెలిపారు. అనుమతి లేకుండా గన్‌మెన్, ప్రయివేటు సెక్యూరిటీని ఏర్పాటు చేసుకున్నా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కొనసాగుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రగతి యాత్ర



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలో ప్రగతి యాత్రలో భాగంగా 44వ రోజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఎన్టీఆర్ నగర్, సురేందర్ నగర్ కాలనీలలో పర్యటించారు. మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్ తో కలిసి పాదయాత్ర చేశారు. భూగర్భ డ్రైనేజీ, డ్రైనేజ్ పూర్తయిన వెంటనే సీసీ రోడ్లు ట్రాన్స్ఫార్మర్ బదిలీ వంటి సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా... అక్కడే ఉన్న అధికారులకు ఎమ్మెల్యే ప్రజలకు ఇబ్బందులు లేకుండా త్వరితగతిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ సోమేశ యాదవ్, స్థానిక డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి ,సురేందర్ రెడ్డి ,బాలయ్య శివారెడ్డి , కొత్త నరసింహ రెడ్డి , మధుకర్ రెడ్డి, నజీర్, వెంకటేష్, అజయ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతినగర్ శ్రీ కృష్ణ గార్డెన్స్ నందు మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి అ ముఖ్య అతిథులుగా రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన ఇంచార్జీ, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి , కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద , డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్‌తో కలిసి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కి కార్యకర్తలే బలం అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడానికి కేసీఆర్ ఒక విజన్‌తో పని చేస్తున్నారని అన్నారు. ప్రజల్లో బీఆర్ఎస్ కి ఉన్న ఆదరణను జీర్ణించుకోలేని స్థితిలో ప్రతిపక్షాలు ఉన్నాయన్నారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో మూడోసారి కూడా మన బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి రావడానికి మనమందరం కృషి చేయాలన్నారు.

ఇంట్లో కేర్ టేకర్‌గా చేరి..



- దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్టు
- నిందితుడి నుంచి సుమారు రూ.7 లక్షల విలువ గల ఆభరణాలు స్వాధీనం

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఇంట్లో కేర్ టేకర్‌గా పని చేయడానికి వచ్చి అదే ఇంట్లో దొంగతనానికి పాల్పడిన బంటి చంటి కుమార్ అనే వ్యక్తిని కూకట్ పల్లి పోలీసులు శనివారం అరెస్టు చేశారు. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఏసీపీ చంద్రశేఖర్ వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి వివేకానంద నగర్ కాలనీలో నివసించే కొత్తకోట శైలజ, తన భర్త ఆరోగ్యం బాగాలేకపోవడంతో అన్నపూర్ణ హెూమ్ కేర్ సర్వీస్ ద్వారా, కేర్ టేకర్‌గా చంటికుమార్‌ను నియమించుకున్నారు. హనుమాన్ జయంతి రోజు శైలజ యోగ క్లాస్‌కు వెళ్లడాన్ని గమనించిన నిందితుడు, ఇంట్లోకి వెళ్లి దొంగతనానికి పాల్పడ్డాడు, దీనిపైన కేసు నమోదు చేసుకున్న పోలీసులు తెల్లవారుజామున నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుండి సుమారు 7 లక్షల రూపాయల విలువచేసే బంగారు, వెండి ,ఆభరణాలతో పాటు రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. గతంలో నిందితుడి పైన రాచకొండ కమిషనరేట్ పరిధిలో 29, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 4 కేసులు ఉన్నట్లు తెలిపారు. నిందితుడి పైన పీడీ యాక్ట్ సైతం నమోదు చేస్తామని ఏసీపీ చంద్రశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి సిఐ నర్సింగ్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

కాలనీల కాంటాక్ట్‌ను సద్వినియోగం చేసుకోండి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఈస్ట్ సాయి నగర్, వెస్ట్ సాయి నగర్, ఆల్విన్ కాల నీ ఫేస్ వన్, ఆల్విన్ కాలనీ ఫేస్ టు, కాలనీల్లో జరిగిన కాలనీ కాంటాక్ట్ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సంబంధిత వివిధ విభాగాల అధికారులతో కలిసి ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రతి కాలనీ, బస్తీ, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లలో గల పలు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, జీహెచ్ఎంసి మరియు వివిధ విభాగాల ప్రభుత్వ అధికారులతో కలిసి, ప్రత్యక్షంగా వెళ్లి సమస్యలు తెలుసుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. 15 శాఖలకు చెందిన అధికారులు ఒకే వేదికను పంచుకో వడం జరుగుతుందనీ, ఆయా మీ కాలనీ సమస్యలను నేరుగా చెప్పుకోవడానికి ఇది ఒక చక్కటి కార్యక్రమం అని, ప్రతి కాలనీ వారు సద్వినియోగం చేసుకొని సమ స్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి అధికారులు, జలమండలి డిజిఎం వెంకటేశ్వర్లు, మేనేజర్ ప్రియాంక, ఏ ఈ శ్రావణి, ఎంటమాలజీ ఏ ఈ ఉషారాణి, వెటర్నరీ వైద్య అధికారి లింగ స్వామి, టి పి ఎస్ సోమేశ్, ఎస్ఆర్‌పి సత్యనారాయణ,వర్క్ ఇన్స్పెక్టర్లు మహాదేవ్, రవికుమార్, ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, గౌరవ అధ్యక్షులు అనిల్‌రెడ్డి, దొడ్ల రామకృష్ణ, ఉపాధ్యక్షులు రాజేష్ చంద్ర పాల్గొన్నారు.

విద్యతోపాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

- ఎన్ఆర్ఈసి చైర్మెన్ నర్సింహారెడ్డి

నవతెలంగాణ-దుండిగల్



విద్యతోపాటు విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల చైర్మెన్ జక్కుల నర్సింహారెడ్డి తెలిపారు. శనివారం మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ ఇంజనీరింగ్ విద్యార్థులు ఏలెస్క పేరిట విద్యార్థి సంఘాన్ని కళాశాల చైర్మెన్ జక్కుల నర్సింహారెడ్డి చేతుల మీదుగా స్థాపించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఐక్యంగా ఉండటం వల్ల నాయకత్వ లక్షణాలతో పాటు సమస్యలపై పోరాడే తత్వం పెంపొందుతున్నదన్నారు. ప్రతి విద్యార్థి సొంత వ్యాపారంలో రాణించే విధంగా ఆవిష్కరణలు తేవాలన్నారు. కళాశాల ప్రాంగణంలో ఈసీఈ విద్యార్థులు నిర్వహించిన ఎన్నికలలో సంఘానికి అధ్యక్షులుగా ఎం .అజయ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా పి.నవీన్ కుమార్, కార్యదర్శిగా పి.రోహిత్‌రెడ్డి, కోశాధికారిగా జి.సాయి కిరణ్‌ఎన్నికయ్యారు. కార్యకర్తలుగా పి.చరణ్ సాయి, వి.జునేంద్ర, బి.ఆరమరాజ్, అజయ్, కే.విజయ్ వ్యవహరిస్తారన్నారు. ప్రిన్సిపాల్ డా. ఆర్ లోకనాథం మాట్లాడుతూ ఈ సంఘం ద్వారా సంవత్సరానికి 20 కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విద్యార్థులందరూ కళాశాల దశ నుంచి తమకు ఎదురయ్యే సమస్యల మీద ఐక్యంగా పోరాడాలన్నారు. ప్రొ.పురుషోత్తంప్రసాద్, డీన్.వెంకట్రావు మాట్లాడుతూ అనేకమంది విద్యార్థులు సాఫ్ట్ వేర్ వైపు వెళ్తున్నారని, చిప్ తయారీ రంగం వైపు కూడా అపార అవకాశాలు ఉపయోగించుకొని వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికారి జె.త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ డా.ఏ.మోహన్ బాబు, కళాశాల ప్రిన్సిపల్ డా. ఆర్.లోకనాథం, ప్రొ.పురుషోత్తం ప్రసాద్, డీన్ డా.వెంకట్రావు, పలు విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గండి మైసమ్మలో అంబేద్కర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మ వద్ద దళిత హక్కుల పోరాట సమితి దుండిగల్ అధ్యక్షులు ఇందారపు ఎల్లయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పి వైస్ చైర్మెన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొంగునూరి ప్రభాకర్‌రెడ్డి, కొప్పోలు వెంకటేశ్వర్లు, లింగం ప్రసాద్, సాయిలు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డప్పులతో జై భీమ్ అంటూ పాదయాత్ర నిర్వహించారు. కొప్పోలు వెంకటేశ్వర్లు సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఈశయ్య, సాయిలు, రత్నయ్య, రత్నయ్య , అంబేద్కర్ దళిత హక్కుల పోరాట సమితి సంఘ సభ్యులు ఇందారపు నవీన్, శ్రీనివాస్, డి.రమేష్ నాయక్, డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-దుండిగల్



నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ అంబేద్కర్ సర్కిల్ దగ్గర నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ దళిత సంఘాల ఐక్యవేదిక చైర్మన్ మేకల నగేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ నీల గోపాల్ రెడ్డి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కార్పొరేటర్లు మేకల వెంకటేష్ దివాకర్ ,ఆగం పాండు,, బాలాజీ నాయక్, ఇంద్రజీత్ రెడ్డి శ్రీనివాస్ యాదవ్ , దళిత సంఘ నాయకులు జలగం చంద్రయ్య సురేందర్ మల్లికార్జున్, లాలయ్య, ఆశీర్వాదం, బాలు, విష్ణు, కమ్మర్, కమ్మట రామస్వామి, కమ్మట కృష్ణ, భూపాల్, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఈస్ట్ సాయి నగర్, వెస్ట్ సాయి నగర్, ఎన్టీఆర్ నగర్, ఇంద్రాహిల్స్ కాలనీలలో నలబై రెండు లక్షల నలబై వేల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ, పైప్ లైన్ నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జలమండలి అధికారులుతో కలిసి ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, ఆల్విన్ కాలనీ డివిజన్ లో దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామని,ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తీరనుందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రతి డివిజన్ కి ఒక కిలోమీటర్ చొప్పున భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులు మంజూరు అయ్యాయని, దానిలో భాగంగా శంకుస్థాపన చేయం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గ దర్శకంలో మంత్రికేటిఆర్ సహకారంతో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతానని ప్రభుత్వ గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డి జి ఎం వెంకటేశ్వర్లు,మేనేజర్ ఝాన్సీ, ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్, మాజీ అధ్యక్షులు పాండుగౌడ్, జిల్లా గణేష్, ఉపాధ్యక్షులు రాజేష్ చంద్ర మరియు కాశినాథ్ యాదవ్, ప్రధానకార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, శివరాజ్ గౌడ్, కృష్ణారావు, వెంకటేష్ గౌడ్, వెంకట్ నాయక్, కైసర్, ప్రభాకర్, భాస్కర్ రెడ్డి,నిరంజన్, యం.శ్రీనివాస్, స్వరూపా, ప్రీతి, సంతోషమ్మ, రాజు, శ్రీను,సూపర్వైజర్ శివ మరియు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 2nd JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
O.S.No 1569 of 2023

Between :
P. Vijaya Laxmi @ Nagamani, ...Plaintiff
And
1. R. Vijaya Lakshmi, ...Defendants

TO,
All Concerned.

Whereas, the petitioner have instituted the above Suit against you to declare the plaintiff and defendant no. 1 to 4 as the legal heirs of Late Samba Anjaiah and Late Smt. Samba Kamalamma and, You are hereby summoned to appear before the court on **05.05.2023 at 10.30 A.M.** in person or by a pleader. Please take notice that in default of your appearance the above matter will be heard & decided in your absence.

(By order of the Hon'ble court)
M.S.S.REDDY,
G.C.S.REDDY,
B.SUDHAKAR,
Advocates
1-9-20/B/4, Ramnagar,
Hyderabad- 500 020.

IN THE COURT OF THE M.A.C.T. CUM DIST.JUDGE AT MAHABUBNAGAR
O.P.No. 199 OF 2021

Between:
Alakunta Mogulaiah and others ......**Petitioners**
AND
P.Shivaji and others ...**Respondents**

TO,
P.Shivaji,S/o.P.Nagaraju,aged 30 years, Occ:Rider of Land Rover Discovery sports motor cycle bearing No.TS-09-EL-1467, R/o.H.No.6-1-74,Lakidikapoor,Saifabad, Hyderabad
Respondent No.1

Take notice of the fact that in the above O.P filed for compensation U/s. 166 M.V.Act,1988 against you and two others and it is posted on 03-05-2023 for your appearance,in person or through an Advocate,in case you failed to appear before this Hon'ble court on 03-05-2023 at 10.30 AM,the case will be decided as expate against you.

//By order of the court //
B.HANMANTHU
B.A.LL.B.,
ADVOCATE,
H.NO.1-7-57/3/A/2,
Near Old Bus Stand,
Monappagutta,
Mahabubnagar.
Cell No.9701261226

IN THE COURT OF THE VIII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 87 of 2022

Between:-
Union Bank of India ,[Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager ...Plaintiff
A n d
Sri.Y.V.Ramanaiah, ...Defendant

To
Sri.Y.V.Ramanaiah, S/o. Subba Rmaiah.Y,Aged about 59 Years, Occ: Employee, R/o.Plot No.81, G-1, Manikanta appt,Venkateswara Nagar, A.S.Rao Nagar,Secunderabad-500062.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.1,96,177-15ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 20-06-2023.In case of your failure to attend before the Court on 20-06-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate Advocate,
Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYDERABAD-50.

NOTICE
IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT NALLAGONDA
O.S.NO 25 OF 2019

Between.
Sathiri Balanarsimha .....Plaintiff
AND
Korrapati Venkata Prasad & Another. .....Defendants

To
Korrpati Venkata Prasad S/o Jagapathi naidu, Aged 45 years, Occur: Real Estate Business R/o Flat No.501, Sahithi Vijaya Enclave Srinagar colony, Hyderabad.

The above named Plaintiff filed the above suit against you and Chalamalla Chalapthi Reddy for grant of perpetual injunction and the said matter stands posted on 01/05/2023 for appearance Hence you are hereby directed to appear before the Hon'ble Court along with required documents either in person or through an advocate on 01/05/2023, otherwise the matter will be decided accordingly.

//By Order of the Court//
MEKA YADAGIRI REDDY
Advocate, Nalgonda.
Cell. No. 9440147524
PLACE. NALAGONDA
Dt.13/04/2023

IN THE COURT OF HON'BLE II ADDI CHIEF JUDGECUM MACT CITY CIVIL COURT AT:HYDERABAD
O.P.NO. 625 OF 2021

BETWEEN:
L.Dinesh Kumar Jain ...Petitioner
AND
Telangana State Road State Corporation Rep by Its M D and Others. ....Respondent

To,
1. M/s.SSISPL -OGL-BYD Consortum,# 4th Center point Building Begumpet,Secunderabad.. ...R3

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 13-6-2023.at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
Sri.Ravi Krishna Kumar,
Advocate
Saidabad ,
Hyderabad.

IN THE COURT OF HON'BLE XXV ADDI CHIEF JUDGE CUM MACT CITY CIVIL COURT AT:HYDERABAD
O.P.NO. 954 OF 2022

BETWEEN:
MD.WASEEM . ...Petitioner
AND
Arpula Prashanth Kumar and Others. ....Respondent

To,
1. Arpula Prashanth Kumar,S/o.Laxman, Occ:Owner of Crime Vehicle R/o.46/A, Suthriguda Village,Medchal Mandal, Telangana. ...R1

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 8-5 -2023.at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
Sri.Ravi Krishna Kumar,
Advocate
Saidabad ,
Hyderabad.

IN THE COURT OF HON'BLE X ADDI CHIEF JUDGE CUM MACT CITY CIVIL COURT AT:HYDERABAD
O.P.NO. 2135 OF 2022

BETWEEN:
J.Vijaya Babu and Others ...Petitioner
AND
M/s.Vimala Feeds Pvt Ltd.,Rep By Its and Others. ...Respondent

To,
1. J.Pravalika,W/o.J.Tharun,Occ:House Hold,R/o.Church Compound, L.B.Nagar,Hyderabad.. ...R4

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 26-4 -2023.at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
Sri.Ravi Krishna Kumar,
Advocate
Saidabad ,
Hyderabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
File No.A.A/C.F/No. 410 Of 2022

Between:-
Shriram chits private limited. kodad branch,
Rep. By its Manager / foremen., ... Disputant.
And
1.Mr. Ramavath. Kotesh, S/o.Venkanna, DOB: 01-01-1990, Occ: Business, R/o. H.No.5-95, Vasram Thanda, Near: Durajpalli, Chivemla Mandal, Suryapet Dist.,
Take notice that the Plaintiffs filed the above Suit for Declaration declaring the Plaintiffs herein are the absolute Owners and Possessors of the SUIT SCHEDULE PROPERTY to the extent of HALF SHARE being the Legal Heirs and Successors of Late Mansoor All Mithani @ Mansur Bhai Mithani, S/o. Mithani Hasan All Velsi @ Mansur All Mthani, who died on 14-11-2012 and the suit is stands posted to 27/04/2023. If any person or persons having any Objections or Claims they may appear before the above Court on 27/04/2023 at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of the Open Land bearing **Plot No.294,** admeasuring an area of 200 Sq.yards or its equivalent to 167.23 Sq.mtrs, in Survey No.156, situatedat "ADI TIRUMALA NAGAR" MAJEEDPUR Village, Abdullapurmet Mandal (Erstwhile Hayathnagar Revenue Mandal), Ranga Reddy District and bounded by:NORTH:Plot Nos.287 and 288, SOUTH: 30' feet wide Road, EAST: Plot No.293, WEST : Plot No.295

(BY ORDER OF COURT)
M/s. P.Indra Reddy,
K.K.D.Prasad,
Advocates, Hyd.
Counsel for the Plaintiffs

IN THE COURT OF HON'BLE IV ADDL. JUNIOR CIVIL JUDGE:: RANGAREDDYDISRICT AT:: NTR NAGAR
O.S.NO 436 OF 2021

Between:
BANK OF INDIA
Mansoorabad Branch
RR Dist.
Hyderabad
...Plaintiff-Bank
AND
Smt. Amboth Jaya, W/o. A. Seetharam
Aged about 39 years, Occ: Business
R/o. H.No. 3-13-830, Rajiv Gandhi Nagar, LB Nagar, Ranga Reddy Dist
Second Address:
Smt. Amboth Jaya, W/o. A. Seetharam
Aged about 39 years, Occ: Business
R/o. H.No. 7-2-164, Ground Floor, SV Colony, Bairamalguda, Saroornagar Mandal, Ranga Reddy Dist
...Defendant

Please take notice that the Plaintiff Bank above named filed the above suit against you for recovery of money of Rs. 49,000.00 together with interest and costs. The said suit stands posted to **18-04-2023** for your appearance either in person or through your advocate at 10.30 AM. If you failed to appear before the said court on the date and time mentioned above the matter will be heard and decided exparte

By Order of the Court
Sd/-
M. Saidaiah
M. Devender Reddy
Advocates
Plot No.204, 2 nd Floor
Sri Nilaya Residency
Green Park Colony
Karmanghat
Hyderabad
Counsels for Plaintiff



ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గా ఏకే గిడియో బాబు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ (ఏఐసిఎఫ్) రాష్ట్ర విభాగం కో-ఆర్డినేటర్‌గా ఏకే గిడియో బాబును ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు గద్దపాటి విజయరాజు నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గిడియో బాబు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఏఐసిఎఫ్ రాష్ట్ర వ్యవహారాల పరిశీలకులు కర్రా వెంకట్ నాథ్, రాష్ట్ర అధ్యక్షులు నారబోయిన ప్రదీప్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విజయరాజు మాట్లాడుతూ ఏఐసిఎఫ్ 26 ఏండ్లుగా దళిత క్రైస్తవులకు ఎస్సీ హెూదా సాధనకై కృషి చేస్తుందన్నారు. ఈ అంశంపై సుప్రీంకోర్టులో కేసు వేసి పోరాడుతుందని గుర్తు చేశారు. దళిత క్రైస్తవుల ఎస్సీ హెూదా సాధనకై తెలంగాణలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామనీ, అలాగే రాష్ట్రంలో దళిత క్రైస్తవుల సమస్యల పరిష్కారం దిశగా ఏఐసిఎఫ్ పని చేస్తుందన్నారు. క్రైస్తవులకు ఏ సమస్య వచ్చిన ఏఐసిఎఫ్ అండగా ఉంటుందనీ, క్రైస్తవుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ సారథ్యంలో మతసామరస్యం కొనసాగుతుందనీ, దళితుల ఆత్మ గౌరవాన్ని పెంపొందిస్తూ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించడం అభినందనీయమన్నారు.



మైనారిటీలకు అండగా ప్రభుత్వం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ మాసంలో పేద ముస్లింలకు "రంజాన్ తోఫా" పేరుతో నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తుందని మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి తెలిపారు. సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని గంపల బస్తీ మసీదులో పేద ముస్లిం కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తోఫాలను సురేష్ రెడ్డి అందజేశారు. డివిజన్లో అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వం మైనారిటీ శాఖ ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ , డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, గంపల బస్తి అధ్యక్షుడు, మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పార్కుల అభివృద్ధిని త్వరితగతిన పూర్తి చేయాలి : కార్పొరేటర్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

డివిజన్‌లో జరుగుతున్న పార్కుల అభివృద్ధిని త్వరితగతిన పూర్తి చేయాలని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, అన్ని విభాగాల అధికారులతో వార్డ్ ఆఫీసులో సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సమస్యలపై వినతి పత్రాలను కార్పొరేటరుకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎక్కడెక్కడ రోడ్లు ,డ్రైనేజ్, విద్యుత్తు పోల్స్ వంటి మౌలిక సదుపాయాల సమస్యలు ఉన్నాయో వాటిని వెంటనే గుర్తించి పరిష్కరించాలన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభివృద్ధికి ఎక్కడా వెనుకాడకుండా నిధులు కేటాయిస్తూ కేపీహెచ్‌బీ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఈఈ సత్యనారాయణ, డీఈ ఆనంద్, ఏఈ సాయి ప్రసాద్, ఎన్విరాన్మెంటల్ అధికారి విశ్వనాథ్, అర్బన్ ఫారెస్ట్రీ సమత విజయశ్రీ, వాటర్ వర్క్స్ అధికారి వెంకటేష్ పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రక్తదానం ప్రాణదానంతో సమానమని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. శనివారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నీలోఫర్ ఆసుపత్రి (లకిడికాపూల్) నేతృత్వంలో సోమయ్య నగర్‌లో గల ఎం.కె .ఆర్. ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మహా రక్తదాన శిబిరాన్ని జగన్ ప్రారంభించారు. ఆయనతో పాటు సిఐ పి .సైదులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జగన్ మాట్లాడుతూ రక్తదానం విలువ నిండు ప్రాణమని ఆపదలో ఉన్నవారికి రక్తదానం తప్పక చేయాలని సూచించారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమం చేపట్టిన జగద్గిరిగుట్ట సీఐ, ఎస్ఐ ,లను



సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ శిబిరంలో సుమారు 100కు పైగా యువకులు సిబ్బంది రక్తదానం చేశారు. సీఐ పి. సైదులు మాట్లాడుతూ రక్తదానం చేయడం కోసం యువత ముందుకు రావడం అభినందనీయమన్నారు. తమకు అన్ని విధాలుగా సహకరించిన ప్రజా ప్రతినిధులకు స్థానిక యువకులకు నీలోఫర్ ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలోఫర్ ఆసుపత్రి డాక్టర్ రామలక్ష్మి ,ఎస్సైలు రంజిత్ రెడ్డి, శ్రీకాంత్, యాదగిరి,కిష్టయ్య, మాణిక్యం, ప్రియాంక, పోలీసు సిబ్బందితోపాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు అనంతరం రక్తదానం చేసిన వారికి నీలోఫర్ ఆసుపత్రి సౌజన్యంతో కార్పొరేటర్ కే, జగన్ సిఐ.పి. సైదులు, డాక్టర్ .రామలక్ష్మిల చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

విజ్ఞాన సముపార్జనే భారత్ దర్శన్ యాత్ర ఉద్దేశం



నవతెలంగాణ-మేడ్చల్

భారత్‌లో ఉన్న అన్ని దివ్య క్షేత్రాలు ప్రత్యేకతను కలిగి ఉన్నాయని వాటిని దర్శించడం ద్వార ఆధ్యాత్మికత, విజ్ఞానాన్ని పొందవచ్చుని బీజేపీ జాతీయ నాయకుడు, మధ్యప్రదేశ్ బీజేపీ ఇంచార్జి పి మురళీధర్ రావు అన్నారు. శనివారం భాగ్యనగర్ తెలుగు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు నేతృత్వంలో భాగ్యనగర్ నుండి మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిన్ వరకు ఉన్నటువంటి దివ్య క్షేత్రాల పర్యటన భారత్ దర్శన్ యాత్రను మేడ్చల్ మున్సిపాలిటీ అత్వెల్లి పరిధిలోని వెంకటేశ్వర ఆలయంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ళ విక్రమ్ రెడ్డి,జిల్లా ఇంఛార్జి వేముల నరేందర్ రావు, సీనియర్ నాయకులు నారెడ్డి కేశవ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, ఆదిరెడ్డి రాజీ రెడ్డి, వీరన్నగారి లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జకట ప్రేమ్ దాస్, ఈశ్వర్, వెంకటేశ్ చారి, తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం 129 డివిజన్ పరిధిలోని న్యూశివాలయం నగర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త కిష్టయ్య కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ స్థానిక నాయకులు మహేశ్వర్ రెడ్డి, చౌడయ్య, మైపాల్‌రెడ్డి, కిరణ్‌తో కలిసి కిష్టయ్య ఇంటికి వెళ్లి పరామర్శించి, రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత మాపై ఉందన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మాసబ్ ట్యాంక్ పోచమ్మ బస్తీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి పదేండ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఉత్సవ కమిటీ - 2023 ఆధ్వర్యంలో శనివారం జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ముజీబ్, జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కనన్ కృష్ణ, ఇతరుల సమక్షంలో పలువురికి శాలువాతో సన్మానించి మెమెంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కె.రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్‌కుమార్,



అసోసియేట్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి విజయకృష్ణ, కోశాధికారి వెంకటేష్, అంబేద్కర్ విగ్రహ కమిటీ 2023 సలహాదారులు ఎన్. మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ కానుకలు పంపిణీ

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కకుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ మజీద్ ఏ మొహమ్మదీయ వద్ద బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లింలకు అందిస్తున్న రంజాన్ కానుకలను శనివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్‌తో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి సీనియర్ నాయకులు బాలయ్య నజీర్, మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.

పీడిత ప్రజల హక్కుల కోసం కృషి చేసిన కందాల శోభారాణి



నవతెలంగాణ-ముషీరాబాద్

కాకతీయ యూనివర్సిటీ మద్యపాకురాలు డాక్టర్ కందాల శోభారాణి పీడిత ప్రజల హక్కుల కోసం అహర్నిశలు కషి చేశారని పలువురు వక్తలు కొనియాడారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డాక్టర్ కందాల శోభారాణి యాది సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, ప్రజా గాయకురాలు విమలక్క, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, పి ఓ డబ్ల్యు జాతీయ కన్వీనర్ సంధ్య, తదితరులు హాజరయ్యారు. జర్నలిస్ట్ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో కళాకారులు పాడిన పాటలు పలువురిని ఆలోచింపజేశాయి.

ఆర్టీసీ యాప్‌తో నిరీక్షణకు స్వస్తి

నవతెలంగాణ-కూకట్ పల్లి



తాము వెళ్లే గమ్యస్థానాలకు సంబంధించి ప్రయాణికులు బుక్ చేసుకున్న బస్సు ఏ బస్ స్టాప్ లో ఉంది అని తెలుసుకునే విధంగా, టీఎస్ఆర్టీసీ బస్సు ట్రాకింగ్ పేరుతో గూగుల్ ప్లే స్టోర్‌లో మొబైల్ యాప్‌ని అందుబాటులోకి తీసుకొని రావడం జరిగిందని కూకట్ పల్లి డిపో మేనేజర్ ఇసాక్ తెలిపారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించే వారు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ యాప్ ద్వారా ప్రయాణికులు బస్టాప్‌లు, బస్‌స్టేషన్‌లలో నిరీక్షించడాన్ని నివారించవచ్చని అన్నారు.

దేశంలో పెరుగుతున్న వైద్య ఖర్చులు

నవతెలంగాణ-బంజారాహిల్స్

అత్యధిక జనాభా ఉన్న మన దేశంలో వైద్య ఖర్చులు భారీగా పెరిగిపోతున్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాపార కోణంలో ఇది మంచి అవకాశమే అయినప్పటికీ కేవలం లాభాల కోసమే పని చేయొద్దని సూచించారు. ఎల్వీ ప్రసాద్ కంటి హాస్పిటల్‌లో నిర్వహించిన స్టార్టప్ ఛాలెంజ్ ఫినాలె-2023 కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాశ్చాత్య దేశాలతో పోలిస్తే భారత్‌లో వ్యవస్థాపకులుగా మారడం అంత సులువు కాదన్నారు. వ్యాపారవేత్తలకు



కావాల్సిన సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.

బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్

నవతెలంగాణ- వనస్థలిపురం



బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ యస్‌కెడి నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహాస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు గురువారం నుండి శనివారం వరకు వైభవంగా నిర్వహించారు.ఆలయం నందు స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేడుకలు ఘనంగా జరిగినట్టు ఆలయ నిర్వాహకులు తెలిపారు. బీఎన్‌రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్, ఆలయ చైర్మెన్ సోమా రెడ్డి, కాలనీ గౌరవ అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి ,ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, రంజిత్ గౌడ్, వెంకటేశ్వర్‌రావు, కృష్ణారావు, ఇంద్రా రెడ్డి, వనజ, పద్మజ అమరేందర్ రు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గౌర శ్రీనివాస్ జన్మనదిన వేడుకలు

నవతెలంగాణ-సంతోష్‌నగర్



చంపాపేట డివిజన్ జిహెచ్ఎంసి మాజీ వార్డు మెంబర్ గౌర శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీని యర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, గడ్డన్నారం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకోజు కృష్ణమాచారి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ముడుపు రాజకు మార్ రెడ్డి, ఊరుకొండ రమాదేవి, గోకుల్ సరోజ, చందు యాదవ్, రజిని రెడ్డి, లక్ష్మి, జంగ య్య,ప్రభాకర్, ఫోన్ గుల్ల జగదీష్ చీర తిరుమలేష్, ముద్ద కళ్యాణ్ లు పాల్గొన్నారు.



రాజీవ్ గృహకల్పలో మౌలిక వసతుల కల్పనకు కృషి

నవతెలంగాణ-తుర్కయాంజల్

తుర్కయాంజల్ మున్సిపాల్టీ తొర్రుర్ లోని రాజీవ్ గృహకల్పలో మౌళికవసతుల కల్పనకు కృషి చేస్తానని స్థానిక కౌన్సిలర్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్ అన్నారు. శనివారం 10 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నానని తెలిపారు. కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, శ్మశాన వాటికకు స్నానపు గదులను నిర్మించాలని, ఇండ్లకు రంగులు వేయించాలని కోరారు. మూడు నెలలలోగా స్నానపు గదులు నిర్మిస్తామని కౌన్సిలర్ హామీ ఇచ్చారు. పోలీస్ శాఖ సమన్వయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.



అంబేడ్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

అంబేడ్కర్ ఆశయ సాధన కోసం అందరూ కషి చేయాలని బీఎస్పీ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ మహారాజ్ మాట్లాడుతూ దేశాభివద్ధి కోసం అంబేడ్కర్ చేసిన కషి మరులేనిదన్నారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.అర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం కషి చేస్తున్నట్టు తెలిపారు. బీఎస్పీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు ఇందుమతి,బాలాపూర్ మండల అధ్యక్షులు దాసరి కిరణ్, బడంగ్ పేట్, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకూరి శ్రీకాంత్, దొబ్బ జగన్ కుమార్, సెక్టార్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్, నాయకులు గట్టు వెంకటేష్, సరిత,శ్రీను,లక్ష్మన్,శివ తదితరులు ఉన్నారు.

ఘట్కేసర్: అంకుషాపూర్ గ్రామంలోని అంబేద్కర్ కూడలి సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు



వార్డు సభ్యుడు సుర్వి కృష్ణ గౌడ్ గంగి శంకర్ నాయకులు మోరా రాజారెడ్డి కొత్తకాపు జయపాల్ రెడ్డి, పాండు, సూర్యనారాయణ, గుండ్ల లక్ష్మణ్, కైలాష్, సుధాకర్, రాజు, సత్తిరెడ్డి, అరవింద్, నర్సింగరావు పాల్గొన్నారు

కూచిపూడి నాట్యానికి చిరునామా శోభ నాయుడు

నవతెలంగాణ-కల్చరల్



ఎందరో కూచిపూడి నాట్యంలో ఉద్దండ పండితులు ఉన్నా శోభ నాయుడు వేలాది మందికి శిక్షణ నిచ్చి ప్రపంచ వ్యాప్తి కి కృషి చేసి ఆనాట్యకళకు చిరునామా గా గుర్తింపు పొందారని ప్రముఖ నాట్య గురువులు నివాళులు అర్పించారు. రెండు రోజులు శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై పద్మశ్రీ డాక్టర్ శోభా నాయుడు శిష్య బృందం సుజాతా మూర్తి, లావణ్య, ఉషా కిరణ్, పూర్ణిమ, భాస్కర్ తదితరులు శోభ నాయుడు జయంత్యుత్సవం నిర్వహించారు తొలి రోజు ముఖ్య అతిధిగా పద్మశ్రీ పద్మజ రెడ్డి పాల్గొని మృదంగ కళా కారుడు పే.ఆర్.సి.శర్మ ను సత్కరించి శోభా నాయుడు నాట్య కళ పట్ల ఉన్న అంకిత భావాన్ని వివరించారు. ఆంధ్ర నాట్య గురువు కళా కృష్ణ, కూచిపూడి నాట్య గురువు యశోదా ఠాకూర్ పాల్గొన్నారు రెండో రోజు ముఖ్య అతిథిగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నృత్య శాఖ ఆచార్యులు డాక్టర్ జొన్నల గడ్డ అనూరాధ పాల్గొని ప్రముఖ గాయకుడు కన్నా రావు ను సత్కరించి మాట్లాడారు. శోభ నాయుడు నాట్యం మాత్రమే నేర్పలేదని సంస్కారం సంగీత సాహిత్యాల పై అవగాహన నేర్పారని వాటిని కోనసాగించాలని సూచించారు. నాట్య గురువు భాగవతుల సేతురాం సుమ లత పాల్గొన్నారు. రెండు రోజుల కార్యక్రమాల్లో లావణ్య,ఉష కిరణ్,పూర్ణిమ లు ప్రదర్శించిన షిర్డీ సాయి అంశం, కృష్ణ భారతి, పద్మజా రెడ్డి శిష్యులు సంజన ప్రదర్శనలు రెండో రోజు అపర్ణ, వైష్ణవి, ప్రవీణ, తదితరులు నర్తించి న యాదగిరి నృసింహ రూపకం, శివ రంజని నాయుడు బృందం శివ స్తుతి, విజయ శాస్త్రి తదితరులు నాట్య అంశాలు ఆకట్టుకున్నాయి

మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి



నవతెలంగాణ - హైదరాబాద్

చిలుకానగర్ డివిజన్‌లోని బీరప్ప గడ్డ మజీద్ - ఈ- మునవ్వరా లో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై రంజాన్ తోఫాలను ముస్లిం సోదరులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర అభివద్ధిని చూసి మిగతా రాష్ట్రాల వారు కూడా కేసీఆర్ లాంటి సీఎం వారి రాష్ట్రానికి కూడా ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. కేసీఆర్ ఖచ్చితంగా దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించబోతున్నారని చెప్పారు. విద్యారంగంలో వెనుకబడ్డ మైనార్టీలకు ఉర్దూ మీడియం గురుకుల పాఠశాలలను నెలకొల్పారని అన్నారు. సోదర భావంతో ఉంటున్న ప్రజల మధ్య మత ఘర్షణలు ప్రేరేపించటానికి కొన్ని శక్తులు ప్రయత్నించిన అంశాన్ని ఆమె గుర్తు చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్ రెడ్డి, కార్యదర్శి కోకొండ జగన్, మైనారిటీ అధ్యక్షులు అబ్బు భాయ్, రామానుజన్, ఫోటో బాలు, సరిత,శ్యామ్ పాల్గొన్నారు

డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-హయత్ నగర్



ప్రజా సమస్యల కోసం మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్‌లోని శివం హిల్స్ కాలనీ, సిరి హిల్స్ కాలనీ,పవనగిరి కాలనీ ఫేస్ - 3 కాలనీ వాసులతో కలిసి జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పర్యటించారు. అక్కడ ఉన్నటువంటి సమస్యలు తెలుసుకుని జరుగుతున్న పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీల ప్రకారంగానే పనులు పూర్తిచేసుకుంటున్నామని అన్నారు. అదేవిధంగా డివిజన్ నుంచి కట్టే టాక్స్‌లతోనే ఈ అభివద్ధి పనులు కొనసాగుతున్నాయని,ప్రతీ అభివృద్ధి పనులు జీహెచ్ఎంసీ నిధుల నుండే పూర్తి చేస్తున్నామని తెలియజేశారు. కాలనీలకు సీ.సీ రోడ్డు, భూగర్భ డ్రయినేజీ మంజూరు అయ్యిందని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. మిగిలి ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల దష్టికి తీసుకెళ్లి దశలవారీగా పరిష్కారం చేయిస్తానని అన్నారు కాలనీ సంక్షేమ సభ్యులు రాజీ రెడ్డి,కష్ణ రెడ్డి, హరినాథ్ నేత,శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనివాస్,రావు, సుధాకర్, గజ్జల శ్రీనివాస్,సతి రెడ్డి, భూపేందర్ సింగ్ నాయకులు కడారి యాదగిరి, పాతూరి శ్రీధర్,రోహిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన బడంగ్ పేట్ విద్యార్థులు

- హెచ్ఎం అర్జున్

నవతెలంగాణ-బడంగపేట



ఈనెల 15, 16వ తేదీన హన్మకొండ జిల్లాలోని జవహర్‌లాల్ నెహ్రూ అథ్లెటిక్స్ ప్రధాన స్టేడియంలో జరగబోయే తెలంగాణ స్టేట్ జూనియర్ ఫెడరేషన్ కప్ అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల బడంగ్ పేట్ నుంచి ఐదుగురు క్రీడాకారులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.అర్జున్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10 వ తేదీన సరూర్‌గర్ ప్రధాన అథ్లెటిక్స్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని ప్రతిభ కనబర్చారని అన్నారు. ఎంపికైన క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్ అందజేశారు. నేటి సమాజంలో విద్యార్థులు అన్ని రంగాల్లో దూసుకుపోతున్న తరుణంలో చదువుతో పాటు క్రీడల్లో కూడా బాగా రాణించాలని విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించే ప్రతీ కార్యక్రమంలో భాగస్వాములై తమ సత్తా చాటాలన్నారు. ఇదే స్ఫూర్తితో జాతీయ,అంతర్జాతీయ స్థాయికి ఎంపికవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు లస్కర్ నవీన్ కుమార్ ఈవెంట్స్ హై జంప్,బి.సురేష్ ఈవెంట్స్ 200 మోటార్స్, 400 మీటర్స్,మన్నం మనోజ్ ఈవెంట్స్ లాంగ్ జంప్,ఇరుగు విష్ణు ఈవెంట్స్ లాంగ్ జంప్ 100 మీటర్స్, బి.యోగేశ్ ఈవెంట్స్ షాట్ పుట్ 100 మీటర్స్, ఉన్నారు. పి.ఇ.టి. డా.సోలపోగుల స్వాములు క్రీడాకారులను అభినందించారు.

'సమస్యలను అధికారుల దృష్టికి తెద్దాం'

నవతెలంగాణ-నాగోల్



నాగోల్ డివిజన్‌లోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకుం దామని కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ నాథ్ యాదవ్ అన్నారు. శనివారం శానిటేషన్ ప్రోగ్రాం, రెసిడెన్షి యల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రోగ్రాం లో భాగంగా నాలుగో రోజు కో-ఆపరేటివ్ కాలనీ, అరుణోదయ కాలనీలలో నెలకొన్న సమస్యలపై అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ మీ మీ కాలనీలో నెలకొన్న సమస్యలను అధికారులకు తెలియజేసి వాటిని పరిష్కరించుకునేందుకు కషి చేద్దామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం, డ్రయినేజీ సమ స్యలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. వేసవి కాలాన్ని దష్టిలో పెట్టుకొని విద్యుత్తు, వాటర్ వర్క్స్, ఆరోగ్య ,తదితర శాఖల అధికారుల అప్రమత్తంగా ఉంటూ ప్రజల ఇబ్బందులను గుర్తించి వెం టనే పరిష్కరించేందుకు కృషి చేయాలని వారు కోరారు. జీహెచ్ఎంసీ ఏఈ చంద్రశేఖర్ రెడ్డి, జలమండలి మేనేజర్ అలేఖ్య రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు, హెచ్ఎండబ్ల్యూఎస్ సిబ్బంది, జీహెచ్ఎంసీ సఫాయి సిబ్బంది, జంతు సంరక్షణ కేంద్రం సిబ్బంది, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి అండగా మిత్ర బృందం



నవతెలంగాణ- బోడుప్పల్

రొడ్డు ప్రమాదంలో స్నేహితుడి సోదరుడు ప్రమాదవశాత్తు దుర్మరణం పాలయ్యారు. అతని కుటుంబానికి ఆసరాగా తోటి మిత్రులు తమ వంతు బాధ్యతగా అండగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే పీఎంసీ 3వ డివిజన్‌లో నివాస ముండే కిరణ్ (టైలర్) సోదరుడు పసుల రాజు ఇటీవల రొడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆ ప్రమాదంలో అతని కొడుకు సైతం మతిచెందగా కూతురు గాయలతో బయటపడింది కానీ కాళ్ళు మాత్రం పోయాయి. సోదరుడి కుటుంబం కష్టాల్లో ఉండగా కిరణ్‌కు సహకారంగా తోటి బ్యాడ్మింటన్ స్నేహి తులు తమ వంతు బాధ్యతతో రూ. 51 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే స్థానిక కార్పొరేటర్ శారదా ఈశ్వర్ రెడ్డి 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి, ఎఎల్ ఎన్ రెడ్డి, త్యాడం భాస్కర్, మనోహర్ రెడ్డి, నవీన్, రాంరెడ్డి, జోసెఫ్ రెడ్డి, చంద్రమోహన్, క్రాంతి, కుమార్, నర్సింహా,రవి,నర్సయ్య తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్

నవతెలంగాణ- వనస్థలిపురం



అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా సీఐటీయూ ఎల్బీనగర్, సరూర్ నగర్, హయత్ నగర్ సర్కిల్ కమిటీల ఆధ్వర్యంలో ఆలేటి ఎల్లయ్య అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈ సదస్సు ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. సీఐటీయూ సరూర్‌నగర్ సర్కిల్ కన్వీనర్ మల్లెపాక వీరయ్య, సీపీఐ(ఎం) సర్కిల్ కార్యదర్శి వెంకన్న. ఆటో ట్రాన్స్‌ఫోర్టు రంగం జిల్లా అధ్యక్షుడు కడారి రాములు, వనస్థలిపురం అడ్డా అధ్యక్షులు రాజు ఆంజనేయులు, ఎల్బీనగర్ అడ్డా అధ్యక్షులు ఎల్ లక్ష్మణ్, సరూర్‌నగర్ అడ్డా అధ్యక్షులు నవీన్, సాలమ్మ, దండు అంజమ్మ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ- వనస్థలిపురం



వనస్థలిపురం గణేష్ టెంపుల్ బస్టాండ్ వద్ద దాత యాద రామలింగేశ్వర రావు సౌజన్యంతో వనస్థలిపురం భక్త సమాజం ఆధ్వర్యంలో శనివారం జాగృతి సంస్థ పాదచారులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసింది. కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి, అడ్మిన్ ఎస్ఐ స్వామి హాజరయ్యారు. కార్యక్రమంలో మంగపతి రావు, జాగృతి అభ్యుదయ సంఘం అధ్యక్షులు భావన శ్రీనివాస్, రవి శర్మ ,లక్ష్మణరావు, శ్రీధర్ శర్మ మోహన్ రావు, లక్ష్మీ కుమారి, రమాదేవి, విజయలక్ష్మి, అశ్విని, సత్యనారాయణ పాల్గొన్నారు.

విజయవాడకు వెళ్తున్నానని చెప్పిన వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ-జవహర్‌నగర్



వక్తి అదృశ్యమైన ఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం, అదృశ్య మైన వ్యక్తి అన్న గోపీ తెలిపిన వివరాల ప్రకారం దమ్మాయి గూడలోని మారుతి నగర్ నివాసం ఉంటున్న 23 ఏండ్ల ఆముదాల పెళ్లి గోపాలకృష్ణ 1వ తేదీన విజయవాడకు వెళ్తున్నానని ఇంటినుంచి బయలు దేరాడు. 3, 4 రోజులు ఫోన్ లో మాట్లాడిన గోపాలకృష్ణ ఆతర్వాత ఫోన్ స్విచ్ఛా ఫ్ అయింది. ఇంతకు ముందు కూడా అతను ఇలాగే వెళ్ళి చర్లపల్లి లో ఉన్నాడు. కానీ ఈసారి గోపాలకృష్ణ ఆచూ కీ లభ్యం కాకపోవడంతో తెలిసిన వారి వద్ద వెతికిన సమాచా రం లేదు. దాంతో గోపి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా రీసెర్చ్ స్కాలర్స్ ఆధ్వర్యంలో గత 10 రోజులుగా ఓయూలో సి గ్రౌండ్ లో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ఫోటీలు శనివారం సాయంత్రం ముగిశాయి. 36 టీమ్స్ పాల్గొన్న గా విజేత గా టీ ఎస్ యు, రన్నర్ గా విజన్ 60 గెలుపొందారు. కార్యక్రమంలో ఓయూ రీసెర్చ్ స్కాలర్స్ కృష్ణ ,అంబేద్కర్ , నరసింహ , చంద్రశేఖర్ పాల్గొన్నారు. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో టీఎస్‌యు విన్నర్ గా, రన్నర్‌గా విజన్ 60 ఎమ్మెల్యే టీంలు గెలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తగరపు ప్రవీణ్, నవీన్, గడ్డం ప్రసాద్, భరత్ కుమార్, వెంకటేష్, ప్రశాంత్, కళ్యాణ్, విద్యార్థులు, స్కాలర్లు, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఓయూ



నేటి నుంచి పద్య నాటకోత్సవం

నవతెలంగాణ-కల్చరల్

ఈ నెల 17,18, 19 తేదీలలో రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై గుమ్మడి గోపాలకృష్ణ ఫౌండేషన్ నిర్వహణలో పద్య నాటకోత్సవాలు జరగ నున్నాయి. ఇందుకు సంబంధించిన వివరాలు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కార్యాల యంలో జరిగిన పత్రికా సమావేశం లో పరిషత్ చైర్మెన్ డాక్టర్ కే.వీ.రమణాచారి, దేవాదాయ శాఖ కమిషనర్ అనీల్ కుమార్‌తో కలసి గోడ పత్రిక ఆవిష్కరించి మాట్లాడారు. గుమ్మడి గోపాలకృష్ణ పద్య నాటక ప్రదర్శనలో విశేష ప్రతిభావంతుడని కొని యాడారు. ప్రజాదరణ పొందిన నాటకాలు సత్య సాయి కళా నికేతన్ వారిచే సత్య హరిచంద్ర, శ్రీనాధుడు,యోగి వేమన వరుసగా 17,18,19 తేదీలలో ప్రదర్శి స్తారని తెలిపారు ప్రధాన పాత్రలో గుమ్మడి గోపాలకృష్ణ నటిస్తారని వివరించారు. గోపాల కృష్ణ తమ ఫౌండేషన్ లక్ష్యాలు తెలుపుతూ యువ నటులకు శిక్షణ పేద వృద్ధ కళాకా రులను ఆర్థికంగా ఆదుకోవటం తదితర కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు పత్రికా సమవేశం లో సతీష్ పాల్గొన్నారు.



జవహర్‌నగర్‌లో కేటీఆర్ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లా వినయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ , అజయ్ కుమార్, సాయికష్ణ, సోమేశ్ చారి,సాయి కుమార్‌లను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేసి జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

నవతెలంగాణ-జవహర్‌నగర్



ఈ సంవత్సరం కూడా సాయి మల అయ్యప్ప స్వామి దేవాలయంలో గణపతి హెూమం, పంచమృతాభిషేకము , భజన పడిపూజ , అనంతరం అన్న ప్రసాదం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సుమారు 600 మంది అయ్యప్ప భక్తులు పాల్గొన్నా రు.కార్యక్రమంలో సాయి మల అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మెన్ రేగళ్ల సతీష్ రెడ్డి, ఆలయ ఫౌండర్, ట్రస్ట్ కుటుంబ సభ్యులు తులసి నిరంజన్ దాస్, కమ్మరి శేఖరా చారి, కేఏఎన్ ప్రసాద్, హెచ్‌బీ కాలనీ మాజీ కార్పొరేటర్ గల్లూరి అంజయ్య, గురు స్వాములు సూర్య ప్రకాష్, కూరెల్లి సంతోష్ గౌడ్, సత్తిబాబు దుర్గారావు, యేసు బాబు, పండరి, వెంకటేష్, బంక వెంకటేష్, ఆలీ, సత్యనారాయణ, శ్రీను, గుడ్డి శ్రీకాంత్, రాకేష్ పూజా కార్యక్రమం పురోహితులు శివ, కార్తీక్ శర్మ శిష్య బందం వినీత్ పంతులు, శ్రవణ్ పంతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

మానవ సంబంధాలకు తిరిగి జీవం పోసే ప్రయత్నమే 'బలగం'

నవతెలంగాణ-నాచారం



సడలిన మానవ సంబంధాలకు తిరిగి జీవం పోసే ప్రయత్నమే 'బలగం' సినిమా అని అంబేద్కర్ నగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మింద్రాల స్వామి అన్నారు. అంబేద్కర్ నగర్ యూత్ ఆధ్వర్యంలో కాలనీ ప్రధాన కూడలి మధుసూదన్ రెడ్డి హాస్పిటల్ వద్ద త్రీడీ స్క్రీన్ ఏర్పాటు చేసి 'బలగం' సినిమా ప్రదర్శన ఏర్పాటు చేశారు. అనంతరం స్వామి మాట్లాడుతూ.. 'సమాజంలో మనుషుల మధ్య ప్రేమ, ఆప్యాయతలు క్రమంగా తగ్గిపో వడం వ్యక్తిగత అహం కారణంగా మానవ సంబంధాలు క్షిణించటాన్ని నిజాయితీగా చిత్రించటం పాత్రలన్నీ మన రోజువారి జీవితంలో ఎదురయ్యావిగా ఉండటంతో మానవ సంబంధాలను ఆత్మ పరిశీలన వైపు ఆలోచిం పజేసే విధంగా బలగం సినిమా గుర్తు చేస్తుంది. వివిధ కారణాల వల్ల దూరమైన మనుషులు ఎంత ప్రేమని కోల్పోతున్నారో..? వారి మనసులు ఎంతలా వేదన చెందుతున్నాయో వారంతా ఒక్కటైనప్పుడు దొరికిన ఊరట, సంతోషం మనసుల్ని ఎంత ఉత్తేజపరుస్తుందో కండ్లకు కట్టినట్టు సినిమాలో సన్నివేశాలు ప్రదర్శించారు. శిధిలమవుతున్న మానవ సంబంధాలను పునర్జీవింప చేసుకోవాలన్న ఆకాంక్ష దాగి ఉండడమే..! బలగం సినిమా ప్రజల ఆకాంక్షను నిజాయితీగా నెరవేర్చే ప్రయ త్నాలని, పరిష్కారాన్ని చూపింది. కథ గమనంలో చూపిన అనేక సన్నివేశాలు గ్రామీణ జీవితాన్ని యధాతధ స్థితిలో కొనసాగించడానికి దోహదపడేలా ఉన్నాయి. సినిమాలోని కొన్ని సన్నివేశాలను ఆకలింప చేసుకున్న ప్రజలు భావద్వేగానికి లోనై బోరున విలపించారు. బలగం బంధుత్వానికి బలంగా నిలుస్తుంది' అని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు భీమ్రావు, ప్రసాద్, ఉమేష్, భాస్కర్, అర్జున్, అంజయ్య, నరేష్, అంబేద్కర్ నగర్ ప్రజలు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి



నవతెలంగాణ-మల్కాజిగిరి

అధికారులు డివిజన్ లో సమన్వయం తో పనిచేయా లని కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ పరిధి లోని గౌతమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హల్‌లో కార్పొరేటర్ వివిధ శాఖల అధికారులు, కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి పబ్లిక్ కాంటాక్ట్ ప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేశారు. సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం కాలనీలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దష్టికి తీసుకురావాలని తెలిపారు.

రంజాన్ తోఫా పంపిణీ

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మీర్జాల్ గూడ మజీద్‌లో కార్పొరేటర్ మేకల సునీత రామూయాదవ్ రంజాన్ గిఫ్ట్ ప్యాక్ ను శనివారం పంపిణి చేశారు. రామూయాదవ్, మజీద్ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామూయాదవ్, ఏఈ దివ్యజ్యోతి, వాటర్ వర్క్స్ మేనేజర్ నవీన్ కుమార్,సానిటేషన్ సూపర్వైజర్ మనోహర్ రెడ్డి, మలేరియా విభాగం అబ్దుల్ రహీమ్,వర్క్ ఇన్‌స్పెక్టర్ నరేందర్,ఎలక్ట్రిసిటీ సాయిలు, మధుకర్,పోలీస్ డిపార్ట్ మెంట్ నుంచి బాలు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా అంబేద్కర్ శోభాయాత్ర

నవతెలంగాణ-నాచారం



అంబరానంటే సంబరాలతో అంబేద్కర్ శోభాయాత్ర మల్లాపూర్ దుర్గా నగర్ నుంచి నాచారం అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించినట్టు అంబేద్కర్ రిస్ట్ పొన్నాల రాజ తెలిపారు. భారత రాజ్యాంగం అమలు కోసం అలుపెరగని పోరాటం చేద్దాం..! అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిధం అంబేద్కర్ ఐడియాలజీని కొనసాగిద్దాం.. అంటూ జై భీమ్ నినాదాలతో, డీజే స్టెప్పులతో, అంబేద్కర్ భారీ కటౌట్ పై కాగితపు పూలు చల్లుతూ కొనసాగిన శోభయాత్ర బాబా నగర్ చౌరస్తా నుంచి నాచారం గ్రామం మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది. ప్రత్యేక ఆకర్షణగా తలపాగాలు, జై భీమ్ జెండా చేతబట్టి జై భీమ్ నినాదాలతో హెూరెత్తించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి శోభాయాత్రను ముగించారు. శోభాయాత్ర నిర్వాహకుడు పొన్నాల రాజన్న, పీడీ మూర్తి, పొన్నాల మహేందర్, దళిత ఉద్యమ నాయకులు అంజి, నల్ల బాబు, యాకస్వామి, రమేష్ గౌడ్, సంతోష్, గద్ద క్రాంతి కిషోర్, రాకేష్, కుమార్, దుర్గా నగర్ యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

- మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం అందజేసిన

నాగారం మున్సిపల్ చైర్మెన్ చంద్రారెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



నాగారం మున్సిపాల్టీలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని రాష్ట్ర పురపాలక ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ కు నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డితో కలిసి వారు కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. నాగారం మున్సిపాల్టీలో కోమటికుంట చెరువు నుండి చర్లపల్లి చెరువు వరకు బాక్స్ డ్రైనేజీ రూమ్ కింద రూ. 2 కోట్ల 50 లక్షల నిధులు కేటాయించాలని , 1,3 ,4 ,14 16 వార్డులలో ఆయా కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , సిసి రోడ్ల పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎల్‌ఈడి పోల్స్ కరెంటు స్తంభాల ఏర్పాటుకు రూ 3 కోట్ల నిధులు మంజూరు చేయాలని మంత్రిని చైర్మెన్ కోరారు. కేటీఆర్ సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి నిధులు మంజూర య్యేలా చూస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్ర మంలో కౌన్సిలర్ బిజ్జశ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-సంతోషనగర్



అంబేద్కర్ ఆశయ సాధన కృషి ఫలితమే యాకుత్ పురా నియోజకవర్గం ఇన్ ఛార్జి సామ సుందర్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలను నియోజకవర్గం ఐ స్ సదన్ డివిజన్ పరిధిలోని దామోదర సంజీవయ్య నగర్ లో ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ సామా సుందర్ స్వప్నారెడ్డి , ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఆయనకు మర్యాదపూర్వ కలిసి ఘనంగా సత్కరించారు.



అంబేద్కర్ జయంతి వేడుకలల సందర్భంగా నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముసరాంబాగ్ చౌరస్తాలో తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. మలకపేట నియోజకవర్గం అధ్యక్షులు ఆడపు లక్ష్మణ్ మాట్లాడారు.



ఎల్బీనగర్ : చైతన్యపురి డివిజన్‌లోని సీఐటీయూ వెంకటేశ్వర స్మారక కేంద్రం కార్యాలయంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. సీఐటీ యూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చంద్రమోహన్ హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ నేత సంఘ సంస్కరణ సామాజిక ఉద్యమ నాయకుడు కుల నిర్మాణం కోసం ఎంతగానో కృషి చేసిన మహానీయుడు అంబేద్కర్ అని అన్నారు. సీఐటీయూ సరూర్‌నగర్ సర్కిల్ కన్వీనర్ మల్లెపాక వీరయ్య , సీపీఐ(ఎం) సరూర్‌నగర్ సర్కిల్ కార్యదర్శి సిహెచ్ వెంకన్న ,రంగారెడ్డి జిల్లా ట్రాన్స్పోర్ట్ రవాణా సంఘం అధ్యక్షులు కడారి రాములు, సరూర్నగర్ లేబర్ అడ్డా అధ్యక్షులు సిహెచ్ నవీన్ పాల్గొన్నారు.

సరూర్‌నగర్ : బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ దళిత మోర్చా ఆధ్వర్యంలో



అంబేద్కర్ జయంతి వేడుకలు కొత్త పేట చౌరస్తాలో శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ జాతీయ కార్యదర్శి వై సత్యకుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు కార్యకర్తలకు రంగారెడ్డి జిల్లా అర్బన్ దళిత మోర్చా అధ్యక్షుడు బాణాల ప్రవీణ్ కృతజ్ఞతలు తెలిపారు. సామ రంగారెడ్డి, రాధా ధీరజ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమంలో రాజకీయ రగడ

నవతెలంగాణ-బడంగ్‌పేట్



బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్ గూడ పలు డివిజన్లలో జరిగే అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి,స్థానిక మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పలు కాలనీల ప్రజలు,నాయకులు, కార్యకర్తలు పాల్గన్నారు .శనివారం ఉదయం రాజీవ్ గృహ కల్ప నుండి అధికారిక కార్యక్ర మాలను మున్సిపల్ కార్పొరేషన్ అధకారులతో కలిసి ప్రారంభిం చారు.మొదటి, రెండో శంకుస్థాపన కార్యక్రమం సజావుగా సాగింది.అక్కడి నుండి బీఅర్ ఎస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు జై తెలంగాణ జై సబితమ్మ,జై కాంగ్రెస్ పార్టీ నాయకులు జై సోనియమ్మ,జై పారిజాత నర్సింహారెడ్డి అంటూ భారీ నినాదాలు చేశారు. అధికార,ప్రతిపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న విధంగా ఘర్షణ వాతావరణం నెలకొంది. వీరిని సర్దుబాటు చేయడానికి పోలీసులు ఇరు పక్షాల నాయకులను శాంతింప జేయడానికి ప్రయత్నించారు. ఘర్షణ వాతావరణంలో శంకుస్థాపన కార్యక్రమాలను పూర్తి చేయకుండానే మంత్రి వెళ్ళిపోయారు.

అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమంలో రాజకీయపార్టీల జోక్యంతో ఆ కార్యక్రమాలు ఆగిపోయి ప్రజలకు నష్టం జరుగుతుందని పలు కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయాలు చేయరాదని కోరారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో రాజకీయ పార్టీల జోక్యం ఎందుకని పలు కాలనీల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.